శంభో మహాదేవ

# శ్రీ మన్మథనామ సంవత్సర శుభ ముహూర్తాలు

## 2015 - 2016

ఈ సంవత్సరం ముహూర్తాలు నిర్ణయించడానికి గ్రహగతులు అనుకూలంగా లేవు. మొత్తం మీద మూఢమి, గ్రహణాలు, కర్తరి, నెలపొడుపు, గ్రహగతులు బాగా లేకపోవుట మొత్తం వెరసి శుభముహూర్తాలు నిర్ణయించడం కష్టంగా ఉంది. నా పరిజ్ఞానం సహకరించిన మేరకు కొన్ని ముహూర్తాలు వ్రాయుచున్నాను. ఇవి సంపూర్ణ శుభముహూర్తాలుగా భావించవద్దు. స్థానిక పండితులు, మీ ఇంటి పురోహితుని సలహాలతో శుభకార్యాలు చేయండి. నేను వ్రాసిన ముహూర్తాన్నే నమ్ముకోవద్దు.

### వైశాఖమాసము

| | | |
|---|---|---|
| **2015- ఏప్రిల్ - 23** | గురువారం | వైశాఖ శుద్ధ పంచమి ఆరుద్ర నక్షత్రం, కర్కాటక లగ్నం, ఉ.11.48 ని॥లకు విద్యారంభం, వ్యాపారాదులకు. |
| **2015- ఏప్రిల్ - 24** | శుక్రవారం | వైశాఖ శుద్ధ షష్ఠి మృగశిర నక్షత్రం, కర్కాటకలగ్నం, మ.12.56 ని॥లకు ఉపనయనం, విద్యారంభం, నూతన వ్యాపారాదులకు. |
| **2015- ఏప్రిల్ - 29** | శనివారం | వైశాఖ శుద్ధ ఏకాదశి, పుబ్బ నక్షత్రం, కర్కాటకలగ్నం, ఉ.11.46 ని॥లకు నూతన వ్యాపారాదులకు, ఉపనయనం, విద్యారంభం. |
| **2015- ఏప్రిల్ - 30** | గురువారం | వైశాఖ శుద్ధ ద్వాదశి ఉత్తర నక్షత్రం, కర్కాటకలగ్నం, ఉ.11.58 ని॥లకు విద్యారంభం, క్రయ విక్రయాదులకు, వివాహం, ఉపనయనం. |
| **2015- మే- 01** | శుక్రవారం | వైశాఖ శుద్ధ త్రయోదశి, హస్త నక్షత్రం, కర్కాటక లగ్నం, ఉ. 11.45 ని॥లకు వివాహం, నూతన క్రయ విక్రయాదులకు. |
| **2015 - మే - 03** | ఆదివారం | వైశాఖ పౌర్ణమి, స్వాతి నక్షత్రం, కర్కాటకలగ్నం, మ.11.48 ని॥లకు డోలారోహణం, క్రయ విక్రయాదులు, విద్యారంభం. హస్త నక్షత్రం, మకరలగ్నం, తె.4.07 ని॥లకు గృహప్రవేశము. |
| **2015- మే - 04** | సోమవారం | వైశాఖ బహుళ పాడ్యమి, విశాఖ నక్షత్రం, కర్కాటక లగ్నం ఉ.11.10 ని॥లకు డోలారోహణం, క్రయ విక్రయాదులకు, విద్యారంభం. |
| **2015- మే - 06** | బుధవారం | వైశాఖ బహుళ తదియ, అనూరాధ నక్షత్రం, కర్కాటక లగ్నం, ఉ.10.46 ని॥లకు అన్నప్రాశన, ఉపనయనం, వివాహం. |
| **2015- మే - 08** | శుక్రవారం | వైశాఖ బహుళ పంచమి, మూల నక్షత్రం, కర్కాటక లగ్నం, ఉ.10.51 ని॥లకు అన్నప్రాశన, క్రయ విక్రయాదులకు, విద్యారంభం. |
| **2015- మే - 10** | ఆదివారం | వైశాఖ బహుళ సప్తమి, ఉత్తరాషాఢ నక్షత్రం, కర్కాటక లగ్నం, ఉ.10.48ని॥లకు డోలారోహణం, ఉపనయనం, విద్యారంభం. |

### జ్యేష్ఠమాసము

| | | |
|---|---|---|
| **2015- మే - 24** | ఆదివారం | జ్యేష్ఠ శుద్ధ సప్తమి, ఆశ్లేష నక్షత్రం, కర్కాటకలగ్నం, ఉ.9.58 ని॥లకు వివాహం, నూతన విద్యారంభం, ఉపనయనం. |
| **2015- మే - 25** | సోమవారం | జ్యేష్ఠ శుద్ధ సప్తమి, మఖ నక్షత్రం, కర్కాటకలగ్నము ఉ.9.59 ని॥లకు అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు, ఉపనయనం, డోలారోహణం. |
| **2015- మే - 28** | గురువారం | జ్యేష్ఠ శుద్ధ దశమి, ఉత్తర నక్షత్రం, కర్కాటకలగ్నం, ఉ.9.48 ని॥లకు నూతన విద్యారంభం, క్రయ విక్రయాదు లకు, ఉపనయనం. |
| **2015- మే - 29** | శుక్రవారం | జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి, హస్త నక్షత్రం, కర్కాటకలగ్నము, ఉ.10.11 ని॥లకు అన్నప్రాశన, విద్యారంభం. |
| **2015- జూన్ - 03** | బుధవారం | జ్యేష్ఠ బహుళ పాడ్యమి, జ్యేష్ఠ నక్షత్రం, కర్కాటక లగ్నము, ఉ.9.35 ని॥లకు అన్నప్రాశన, డోలా రోహణం, విద్యారంభం, వివాహం. |
| **2015- జూన్ - 04** | గురువారం | జ్యేష్ఠ బహుళ విదియ, మూల నక్షత్రం, కర్కాటక లగ్నం, ఉ.9.35 ని॥లకు విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు. |
| **2015- జూన్ - 05** | శుక్రవారం | జ్యేష్ఠ బహుళ తదియ, పూర్వాషాఢ నక్షత్రం, కర్కాటక లగ్నం, ఉ. 8.50 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, వృత్తి వ్యాపారాదులకు. |
| **2015- జూన్ - 07** | ఆదివారం | జ్యేష్ఠ బహుళ పంచమి, శ్రవణా నక్షత్రం, కర్కాటక లగ్నం, ఉ. 8.54 ని॥లకు డోలారోహణం, ఉపనయనం, అన్న ప్రాశన, క్రయవిక్రయాదులకు. |

**2015- జూన్ - 08 సోమవారం** జ్యేష్ఠ బహుళ షష్ఠి, ధనిష్ఠ నక్షత్రం, కర్కాటకలగ్నం, ఉ.8.56 ని॥లకు విద్యారంభం, ఉపనయనం, క్రయ విక్రయాదులకు.

**2015- జూన్ - 11 గురువారం** జ్యేష్ఠ బహుళ దశమి, ఉత్తరాభాద్ర నక్షత్రం, కర్కాటక లగ్నం, ఉ.8.48 ని॥లకు డోలారోహణం, ఉపనయనం, అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు. జ్యేష్ఠ బహుళ దశమి, రేవతి నక్షత్రం, సింహలగ్నం, ఉ.11.39 ని॥లకు గృహోపకరణాలకు, ఉపనయనం, క్రయ విక్రయాదు లకు.

**2015- జూన్ - 12 శుక్రవారం** జ్యేష్ఠ బహుళ ఏకాదశి, అశ్విని నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.11.36 ని॥లకు డోలారోహణం, ఉపనయనం, అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు. జ్యేష్ఠ బహుళ ఏకాదశి, అశ్విని నక్షత్రం, మకరలగ్నం రా. 9.44 ని॥లకు వివాహం, గృహప్రవేశములు.

## ఆషాఢమాసములో ముహూర్తాలు లేవు

**శ్రీ మన్మథనామ సంవత్సరము గురుమౌఢ్యమి ఉన్న కారణం చేత ముహూర్తాలు లేవు.** శ్రీ మన్మథనామ సంవత్సరం నిజ ఆషాఢ బహుళ ఏకాదశి సోమవారం తేది 10.08.2015 నుండి శ్రీ మన్మథనామ సంవత్సర శ్రావణ శుద్ధ సప్తమి 22.08.2015 శనివారం వరకు శుక్రమౌఢ్యమి. శ్రీ మన్మథనామ సంవత్సర నిజ ఆషాఢ బహుళ చతుర్దశి తేది.13.09.2015 గురువారం నుండి శ్రీ మన్మథనామ సంవత్సర శ్రావణ అమావాస్య తేది. 13.09.2015 ఆదివారం వరకు గురుమౌఢ్యమి. అందువలన ముహూర్తాలు లేవు.

## ఆశ్వీయుజ మాసము

**2015- అక్టోబరు - 18 ఆదివారం** ఆశ్వీయుజ శుద్ధ పంచమి, జ్యేష్ఠ నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.10.49ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, వివాహం, నూతన వ్యాపారాదులకు.

**2015- అక్టోబరు - 19 సోమవారం** ఆశ్వీయుజ శుద్ధ షష్ఠి, మూల నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.10.56ని॥లకు వివాహం, నూతన విద్యారంభం, ఉపనయనం, క్రయవిక్రయాదులకు.

**2015- అక్టోబరు - 23 శుక్రవారం** ఆశ్వీయుజ శుద్ధ దశమి, ధనిష్ఠ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.10.44ని॥లకు వివాహం, గృహప్రవేశము.

**2015- అక్టోబరు - 25 ఆదివారం** ఆశ్వీయుజ శుద్ధ త్రయోదశి, పూర్వాభాద్ర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.11.25ని॥లకు విద్యారంభం, ఉపనయనం, వివాహం, నూతన వ్యాపారాదులకు.

**2015- అక్టోబరు - 26 సోమవారం** ఆశ్వీయుజ శుద్ధ చతుర్దశి, రేవతి నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.10.45ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం.

**2015- అక్టోబరు - 30 శుక్రవారం** ఆశ్వీయుజ శుద్ధ తదియ, రోహిణి నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.55ని॥లకు వివాహం, నూతన విద్యారంభం, ఉపనయనం, క్రయవిక్రయాదులకు.

**2015- నవంబరు - 01 ఆదివారం** ఆశ్వీయుజ శుద్ధ షష్ఠి, ఆరుద్ర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.11.28ని॥లకు ఉపనయనం, నూతన విద్యారంభం, వివాహం, వృత్తి వ్యాపారాదులకు.

**2015- నవంబరు - 02 సోమవారం** ఆశ్వీయుజ శుద్ధ సప్తమి, మఖ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.58 ని॥లకు అన్నప్రాశన, గృహప్రవేశం, క్రయ విక్రయాదులకు.

**2015- నవంబరు - 05 గురువారం** ఆశ్వీయుజ శుద్ధ దశమి, మఖ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.10.15 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

**2015- నవంబరు - 06 శుక్రవారం** ఆశ్వీయుజ శుద్ధ ఏకాదశి, పుబ్బ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.10.15ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

## కార్తీక మాసము

**2015- నవంబరు - 16 సోమవారం** కార్తీక శుద్ధ పంచమి, పూర్వాషాఢ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.45ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

**2015- నవంబరు - 18 బుధవారం** కార్తీక శుద్ధ సప్తమి, శ్రవణ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.25ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, వివాహం, నూతన వ్యాపారాదులకు.

**2015- నవంబరు - 22 ఆదివారం** కార్తీక శుద్ధ ఏకాదశి, ఉత్తరాభాద్ర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.45ని॥లకు విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

**2015- నవంబరు - 27 శుక్రవారం** కార్తీక బహుళ విదియ, మృగశిర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.25ని॥లకు విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

**2015- నవంబరు - 30 సోమవారం** కార్తీక బహుళ పంచమి, పుష్యమి నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.05ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

**2015- డిసెంబరు - 02 బుధవారం** కార్తీక బహుళ సప్తమి, మఖ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.55ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

## మార్గశిర మాసము

**2015- డిసెంబరు - 16 బుధవారం** మార్గశిర శుద్ధ పంచమి, ధనిష్ఠ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.55ని॥లకు విద్యారంభం, ఉపనయనం, వివాహం, నూతన వృత్తి వ్యాపారాదులకు.

**2015- డిసెంబరు - 17 గురువారం** మార్గశిర శుద్ధ షష్ఠి, శతభిష నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.8.10ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, వివాహం.

**2015- డిసెంబరు - 18 శుక్రవారం** మార్గశిర శుద్ధ సప్తమి, పూర్వాభాద్ర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.55ని॥లకు విద్యారంభం, ఉపనయనం, వివాహం, వృత్తి వ్యాపారాదులకు.

**2015- డిసెంబరు - 20 ఆదివారం** మార్గశిర శుద్ధ దశమి, రేవతి నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.45ని॥లకు విద్యారంభం, ఉపనయనం వివాహం, నూతన వ్యాపారాదులకు.

**2015- డిసెంబరు - 21 సోమవారం** మార్గశిర శుద్ధ ఏకాదశి, అశ్వని నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.45ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

**2015- డిసెంబరు - 24 గురువారం** మార్గశిర శుద్ధ చతుర్దశి, రోహిణి నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.45ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, వివాహం.

**2015- డిసెంబరు - 27 ఆదివారం** మార్గశిర బహుళ విదియ, పునర్వసు నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.15ని॥లకు అక్షరాభ్యాసం, ఉపనయనం, వివాహం, నూతన వృత్తి ప్రారంభమునకు.

**2015- డిసెంబరు - 31 గురువారం** మార్గశిర బహుళ షష్ఠి, పుబ్బ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.6.55ని॥లకు విద్యారంభం, ఉపనయనం, వివాహం, నూతన వృత్తి ప్రారంభమునకు.

**పుష్యమాసము-శూన్యమాసము ముహూర్తాలు ఉండవు.**

## మాఘమాసము

**2016- ఫిబ్రవరి - 17 బుధవారం** మాఘ శుద్ధ దశమి, మృగశిర నక్షత్రం, మేషలగ్నం, ఉ.10.47 ని॥లకు అన్నప్రాశన, వివాహం, ఉపనయనం.

**2016- ఫిబ్రవరి - 18 గురువారం** మాఘ శుద్ధ ఏకాదశి, ఆరుద్ర నక్షత్రం, మేషలగ్నం, ఉ.11.108 ని॥లకు అక్షరాభ్యాసం, ఉపనయనం, వివాహం.

**2016- ఫిబ్రవరి - 19 శుక్రవారం** మాఘ శుద్ధ ద్వాదశి, పునర్వసు నక్షత్రం, మేష లగ్నము ఉ.10.20ని॥లకు ఉపనయనం, వివాహం, గృహ ప్రవేశము.

**2016- ఫిబ్రవరి - 21 ఆదివారం** మాఘ శుద్ధ చతుర్దశి, ఆశ్లేష నక్షత్రం, మేషలగ్నం, ఉ.9.45ని॥లకు అన్నప్రాశన, ఉపనయనం, అక్షరాభ్యస్యం.

**2016- ఫిబ్రవరి - 22 సోమవారం** మాఘ పౌర్ణమి, మఖ నక్షత్రం, మేషలగ్నం, రా. 9.54 ని॥లకు ఉపనయనం, క్రయవిక్రయాదులకు.

**2016- జనవరి - 24 బుధవారం** మాఘ బహుళ విదియ, పుబ్బ నక్షత్రం, మేషలగ్నం, ఉ. 9.28 ని॥లకు వివాహం, గృహప్రవేశము, ఉపనయనం.

## ఫాల్గుణ మాసము

**2016- మార్చి - 18 శుక్రవారం** ఫాల్గుణ శుద్ధ దశమి, పునర్వసు నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.59 ని॥లకు అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు, అక్షరాభ్యాసము.

**2016- మార్చి - 20 ఆదివారం** ఫాల్గుణ శుద్ధ ద్వాదశి, ఆశ్లేష నక్షత్రం, మేషలగ్నం, ఉ. 8.29 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, క్రయ విక్రయాదులకు.

**2016- మార్చి - 21 సోమవారం** ఫాల్గుణ శుద్ధ త్రయోదశి, మఖ నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.45 ని॥లకు అన్నప్రాశన, ఉపనయనం, డోలారోహణం.

**శంభో మహాదేవ**

# నవనాయక ఫలితాలు

## భవిష్య భారతం


**1. రాజు-శని :-** శనికి రాజ్యాధిపత్యం రావడం వల్ల ప్రజాస్వామ్యం అధికమగుతుంది. ప్రభుత్వం జవాబుదారిగా పయనిస్తుంది. సముద్ర తీరప్రాంతములకు, సముద్ర మధ్య దీవులకు ప్రతికూల కాలం, ఆస్థినష్టం, స్వల్ప జననష్టం సంభవిస్తుంది. అటవీ సంపద గణనీయంగా తరిగిపోతుంది. ఋతుపవనాలు గతి తప్పుతాయి. ఆర్థిక ఇబ్బందులు, ప్రజలకు ప్రభుత్వానికి అగ్ని పరీక్షగా మారుతుంది. నూతన విద్యా విధానాలు వికటిస్తాయి. విద్య, వైద్యం దోపిడీలకు చిరునామా అవుతాయి. సమాజం పట్ల జాలి కలిగిన వారు కూడా చాలామంది ఉంటారు. ప్రజలకు సేవ చేస్తారు. అన్ని ప్రాంతాలలోను ప్రకృతి బీభత్సాలు అధికమగుతాయి. ముఖ్యమైన రాజకీయ నాయకులు ఆకస్మికంగా మరణిస్తారు. తీవ్రవాద, ఉగ్రవాద చర్యలు సంచలనం అవుతాయి.



**2. మంత్రి- కుజుడు :-** ఉగ్రగ్రహమైన కుజునకు మంత్రిత్వం రావడం మంచిది కాదు. అంతర్‌యుద్ధాలు, యుద్ధాలు, పేలుడు సంఘటనలు అధికమగుతాయి. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఓ సందర్భంలో తీవ్ర విచార సంఘటనలకు దారి తీస్తుంది. కందులు, మిరపకాయలు, మిరియాలు అధిక ధర కలిగి ఉంటాయి. కుజుడు అగ్నిగ్రహం కనుక అగ్ని ప్రమాదాలు అధికమగుతాయి. స్త్రీలపై దౌర్జన్యాలు పెరుగుతాయి. ఈ విషయంలో ప్రభుత్వం జాగ్రత్తలు కొంతవరకు ఫలిస్తాయి. సఖ్యత కనబడదు. ఎప్పుడు చూసినా తగాదాలు-వివాదాలు-పంచాయితీలు, కోర్టు కెక్కడం లాంటి సంఘటనలు అధికమవుతాయి. సంఘ వ్యతిరేక శక్తులకు ప్రాణగండకాలము, రాజైన శనితో కుజునకు ప్రబల విరోధం ఉంది కనుక ప్రతిచోటా వివాదాలు, హత్యలు, క్రైమ్‌లు పెరుగుట సంభవం. వాహన ప్రమాదాలు అధికం అవుతాయి. రోడ్లు రక్తసిక్తమగుతాయి. నైరాస్యం, విసుగుదల ప్రజలలో అధికమవుతుంది. నీటి తగాదాలు, కరెంటు తగాదాలు అన్ని హద్దులను మించిపోతాయి. ప్రశాంతమైన వాతావరణం ఎక్కడా కనబడదు. ప్రజలలో దైవ చింతన పెరుగుతుంది. దీక్షలు చేసేవారు అధికమవుతారు.



**3. సేనాధిపతి- చంద్రుడు :-** చతుష్షి కళాకోవిదుడు చంద్రునికి సేనాధిపత్యం రావడం మంచిది కాదు. చిన్నచిన్న వివాదాలే పెద్దపెద్ద ఘర్షణలకు, ప్రాణనష్టానికి దారి తీస్తాయి. "ధృతరాష్ట్ర ప్రేమ వినాశనానికి దారి తీసినట్లు" అధికారం కోసం ఎంతపనయినా చేయడానికి సిద్ధపడే వాళ్ళుంటారు. చంద్రుడు జలకారకుడు, మనఃకారకుడు, నక్షత్రాలకు సౌభాగ్యాన్ని ప్రసాదించే వాడు. సముద్రంలో ఆటుపోట్లకు ఈ చంద్రగ్రహమే కారణం 15 రోజులు క్షీణించి బహుళపక్ష చంద్రునిగా, 15 రోజులు వృద్ధి చెంది శుక్లపక్షంలో బలహీనపడతాడు. సంక్షిప్తంగా చంద్రగ్రహ లక్షణాలు, భావాలు ఇవి. ఈ చంద్రునికి బుధునితో ప్రబల శతృత్వం ఉంది. అధికార స్థానాల్లో ఉన్న వారికి స్వంత వాళ్ళ వలన ఇబ్బందులు వస్తాయి. ఎవరి అధికారాన్ని మరొకరు లెక్కబెట్టరు. ఎవరికి తోచిన ఉత్తర్వులు వాళ్ళు జారవేస్తారు. రాజకీయ నాయకులకు, చట్ట సభలకు, న్యాయ స్థానాలకు, స్వయం ప్రతిపత్తి గలిగిన సంస్థలకు మధ్య విభేదాలు, పట్టింపులు వస్తాయి. రాష్ట్రాలకు-రాష్ట్రాలకు మధ్య తీవ్ర విభేదాలు ఆశ్చర్యం, భయం కలిగిస్తాయి.



రాజ్యాంగంలోని మౌళిక సూత్రాల ప్రస్తావన, పరిశీలన ఎవరు ఎక్కువ, ఎవరు తక్కువ మొదలైన చర్చలు రచ్చకెక్కుతాయి. ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది. జల వివాదాలు పాలకులకు పెనుసంకటంగా మారతాయి. జలసంబంధిత సమస్యలు, కరెంటు సమస్యలు ప్రజల్ని తీవ్రంగా బాధిస్తాయి. భరించలేని చలి భయం పెడుతుంది. సముద్రంలో రకరకాల మార్పులు సంభవిస్తాయి. మార్పులు మంచికి దారి తీయవు. నౌకా ప్రమాదాలు, జననష్టం సంభవిస్తాయి. జలక్రీడలలో, జలకాలాటలలో ప్రమాదం సంభవిస్తుంది. మానసిక రోగుల సంఖ్య పెరుగుతుంది. మానసిక ఉద్వేగం, చిన్న, పెద్ద తేడా లేకుండా అధికం అవుతుంది. సున్నిత మనస్తత్వం వక్రించి ఆత్మహత్యలకు దారి తీస్తుంది. ఆత్మహత్యలు అధికమగుతాయి. చిన్న మాటకే పెద్ద విరోధాలు. ఇంట్లో నుండి పారిపోయే పిల్లల సంఖ్య, విచిత్రంగా పెద్దవాళ్ళు పారిపోవడం సంఖ్య అధికమగుతుంది - ఈ సంవత్సరం చూడబోతున్నాము. కీలకమైన సమయంలో సాక్షాత్తు కర్ణుడు భార్గవాస్త్రాన్ని మరిచిపోయినట్లు దేశం మేధావుల శక్తియుక్తులను ఉపయోగించుకోవాలన్న విషయాన్ని మరిచిపోతుంది. మానసిక బలహీనత అన్ని రంగాలపై ప్రభావం చూపుతుంది. ముఖ్యమైన స్థానాలలో ఉన్నవారికి సలహాలు చెప్పేవారు శకుని పాత్ర పోషిస్తారు. దీనివల్ల నిజమైన శక్తిసామర్థ్యాలు గుర్తింపుకు నోచుకోవు. భజనపరులదే రాజకీయం అవుతుంది. నల్లధనం దాచింది కొండంత, పట్టుకోనున్నది గోరంత. ఏకాభిప్రాయం ఎండమావిలో నీరే అవుతుంది. కళలు, వినోద, ప్రసార మాధ్యమాలు యువత మీద వ్యతిరేక ప్రభావం చూపుతాయి. నేర ప్రవృత్తి పెరుగుతుంది. తీరప్రాంతాలలో వాయువేగం పెరుగుతుంది. అనారోగ్యకరమైన పదార్థాలు జనులలో విశృంఖలంగా చెలామణి అవుతాయి. స్త్రీల ప్రాధాన్యత పెరుగుతుంది. విద్యారంగంలో స్త్రీలు అగ్రస్థానం-క్రీడారంగంలోనూ మంచి స్థితి. వ్యక్తిగత స్వార్థం కొరకు అన్నింటికీ తెగించి పోరాడే వ్యక్తుల కూటమి కలిపురుషుడి స్వరూపాన్ని ప్రత్యక్షంగా

చూపిస్తాయి. సౌమ్యంగా కనిపించేవారే అధికంగా హాని చేస్తారు. అందం వెనుక ఉన్న క్రూరత్వం, నేర స్వభావం దిగ్భ్రాంతిని కలిగిస్తుంది. బాలనేరస్తుల శాతం అధికమగుతుంది. చిన్న దొంగలు చేసే ఘోరాలు, ఆకృత్యాలు కరడుగట్టిన నేరస్తులకు సిగ్గుపోయేలా చేస్తుంది. ప్రేమ, ఆప్యాయత, నీతి, నిజాయితీ, ఉన్నత వ్యక్తిత్వం వంటి లక్షణాలు 99% సమాజంలో కనిపించవు.

**4. సస్యాధిపతి- బుధుడు :-** వ్యవసాయానికి ఖర్చులు ఎక్కువ, రాబడి తక్కువ. అనేక విద్యలకు, వేదములకు, మేధస్సుకు, సువర్ణ ఆభరణాలకు, విలాసవంతమైన జీవితానికి బుధుడే కారకుడు.



వ్యవసాయ సంబంధమైన విషయాలు పెనుసంకటంగా మారతాయి. భూమి లోపల పండే దుంపలకు, వేరుశనగకు, ఉల్లిపాయలకు గడ్డుకాలం. మళ్ళీ ఉల్లిపాయ చెట్టెక్కి కూర్చుంటుంది. రైతులు పెట్టుబడికోసం ఋణాలు చేస్తారు. కఠినమైన కాలాన్ని అధిగమించవలసి ఉంటుంది. ఔషధ మొక్కలు, గులాబీలు, మల్లెపూలు, సంపెంగ పూలు, సుగంధాన్ని ఇచ్చే చెట్లు, శ్రీగంధము, ఎర్రచందనము మొదలగు వాటి ధరలు పెరుగుతాయి. విశేష రోగ నిరోధక శక్తిని ప్రసాదించే చెట్లు అధికంగా బయటపడతాయి. ఆయుర్వేద వైద్యానికి ఉపయోగపడే రకరకాల మొక్కలు, చెట్లు, బయటపడతాయి. జలబీభత్సాల వల్ల పంటలకు ఇబ్బంది ఏర్పడుతుంది. మనస్సును నిద్రపుచ్చడానికి, కష్టాలను తాత్కాలికంగా మరచిపోవడానికి మద్యం ఒక్కటే మంచి రాచబాట అవుతుంది. మద్యపానం వల్ల ప్రభుత్వం ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. నేరాలలో, వివాదాస్పదమైన అంశాలలో స్త్రీల పేర్లు బయటకు వస్తాయి. వాస్తవాలు తెలుసుకొని ప్రజలు ఆశ్చర్యానికి గురి అవుతారు. మద్యపాన వినియోగం అధికమవుతుంది. ఇందులో స్త్రీల పాత్ర కూడా ఉంటుంది. తాటి చెట్లకు, కల్లుకు ప్రాముఖ్యత అధికమవుతుంది. యువత రకరకాల సాహసకృత్యాలు చేసి ప్రాణాల మీదకు తెచ్చుకుంటారు. చట్టనిబద్ధత లేని శృంగార కార్యకలాపాలు అధికమగుతాయి. ఉన్నతస్థానాలలోనున్నవారి శృంగార భాగోతాలు సభ్యసమాజం తలదించుకునేలా చేస్తాయి.

**5. ధాన్యాధిపతి- బుధుడు :-** బియ్యం, గోధుమలు, మాంసాహారం, కందులు అన్నిరకాల ధాన్యాలు, నూనెలు అలంకార సంబంధమైన వస్తువులు అధిక ధర కలిగి ఉంటాయి. అపరాల ధర ఆకాశంలో ఉంటుంది. పత్తి, మిర్చి అధిక ధర కలిగి ఉంటాయి. పూజా సామాగ్రి ధర పెరుగుతుంది. ఆహార ధాన్యాల ధరలు ఎక్కువగుతాయి. పాలు, పెరుగు, నెయ్యి, ఆవునెయ్యి ధరలు పెరుగుతాయి. నిత్యావసర వస్తువుల బ్లాక్ మార్కెటింగ్‌ను నియంత్రించడానికి ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుంది. కలుషిత ఆహారాలు ప్రధాన



చర్చనీయాంశమవుతాయి. విచిత్రమైన చర్మరోగాలు వస్తాయి. అంతుబట్టని నూతన వైరస్ జనులకు సంకటంగా మారుతుంది. ఆయుర్వేద వైద్యం ప్రాముఖ్యత పెరుగుతుంది. అల్లోపతి మందులకన్నా ఆయుర్వేద మందులు అధిక ధర కలిగి ఉంటాయి. మధుమేహ వ్యాధి గ్రస్తులు అధికం అవుతారు. అన్నదాన సత్రాలు కళకళలాడుతుంటాయి. అన్నదానం చేయడానికి పలువురు ముందుకు వస్తారు. దొంగతనంగా బియ్యం రవాణా అధికమగుతుంది. విజిలెన్స్ శాఖకు పనిభారం ఎక్కువగుతుంది. పేదలకు ధాన్యం పరమార్థం చేరుతుంది. అన్నం వండుకొనడానికి అవసరమైన ఇతర సామాగ్రి, గ్యాస్ వంటివి ఎక్కువ అవుతాయి.

**6. అర్ఘ్యాధిపతి - చంద్రుడు :-** నీటి సమస్యలు అధికమగుతాయి. పాల వ్యాపారం కన్నా, నీళ్ళ వ్యాపారం బాగుంటుంది. నీటి సమస్యలు, వివాదాలు, న్యాయస్థానాల వరకు వెళతాయి.



నీటి సమస్యల వివాదాలు నిత్యం రావణ కాష్టమే. ఋతుపవనాలు గతి తప్పుతాయి. భూగర్భజల వనరులు బాగా తగ్గిపోతాయి. నిర్జనారణ్యమందు, పర్వత ప్రాంతాలలో, పట్టణాలలో వర్షపాతం కురుస్తుంది. ఉత్తర భారతదేశంలో వరద బీభత్సాలు సంభవిస్తాయి. పిడుగుపాట్లకు నష్టం సంభవిస్తుంది. ఆకస్మికంగా మేఘాలు వర్షిస్తాయి. ఊరట కలిగించే వానలైతే ఉండవు. సముద్రం మధ్య దీవులకు ప్రతికూల కంటక కాలము. కళింగ, కౌసల్య, మగధ, బర్బర, సౌరాష్ట్ర, మరాఠా, మేరు పర్వత ప్రాంతములకు, హిమాలయ పర్వత అన్ని ప్రాంతములకు, ఆవలి ప్రాంతమునకు, ఈవలి ప్రాంతమునకు ప్రతికూల కాలము. గాంధార దేశమునకు ప్రతికూల కాలము, అరిష్ట సంఘటనలు, కళింగ (ఒరిస్సా), కౌసల్య (అయోధ్య పరిసర ప్రాంతములు), మగధ (బీహారు), సౌరాష్ట్ర (గుజరాత్), బర్బర (బరోడా), ఆంధ్రా (ఆంధ్రప్రదేశ్), మరాఠా (మహారాష్ట్ర), మేరు పర్వత ప్రాంతములు (కర్ణాటక), గాంధార దేశము (కాందహార్‌లలో) నీటి బలము తగ్గుతుంది. దాహార్తిని తీర్చే గుణము నీటికి, అగ్నికి ఆర్పేశక్తి తగ్గుతుంది. జనులు దాహార్తితో సంకటములకు గురి అగుదురు. వలసలకు మూడవ మెట్టు ప్రారంభమవుతుంది.

**7. మేఘాధిపతి - చంద్రుడు :-** పట్టణములలో మేఘాలు వర్షిస్తాయి.



జనజీవనము స్తంభిస్తుంది. వర్షపాతము భయము గొలుపుతుంది. వర్షము కురవటము తక్కువ. పిడుగుపాటు ధోరణితో దిక్కులు పిక్కటిల్లుతాయి. కొండలను పోలిన మేఘాలు ఆకాశములో అలంకారప్రాయము అవుతాయి. విచిత్రమైన వర్షాలు, పిడుగుపాటు వల్ల పశు సంతతికి నష్టము, పురాతన కట్టడములకు ముప్పు ఏర్పడతాయి.


సందేశరహిత, మేఘాలు, ఈదురుగాలి, తీవ్రమయిన వడగాల్పులు సంభవిస్తాయి. చండప్రచండమయిన భానుడి ప్రతాపము వలన (సూర్యుడు, ప్రతాపము) జలచర, భూచరఖేచర ప్రాంతాలు సొమ్మసిల్లిపోతాయి.

**8. రసాధిపతి - శుక్రుడు :-** స్త్రీల ఆధిపత్యము నేర రంగాలలో కూడా విస్తరిస్తుంది. అధునాతన, సాంకేతిక పరిజ్ఞానము నేరస్తులకు ఉపయోగపడుతుంది. రస సంబంధమైనటువంటి ద్రావకములు మొదలయినవి నేర సామ్రాజ్యములో చోటు చేసుకుంటాయి. రస సంబంధమైన ద్రావకములు, ఇతరత్రా నార్కాటిక్, డ్రగ్స్, పురుగు మందులు విచ్చలవిడిగా లభిస్తాయి. హత్యలు, ఆత్మహత్యలలో వీటి పాత్ర అత్యధికముగా ఉంటుంది. గన్‌కల్చర్ పాత్ర అత్యధికముగా ఉంటుంది. గన్‌కల్చర్ విస్తరిస్తుంది. పుష్ప జాతులు వృద్ధి చెందుతాయి. ఫల జాతులు వృద్ధి చెందవు. మామిడి పండ్లు, మధురసఫలాలు సామాన్యుడికి అందుబాటులో ఉండవు. వీటిలో కూడా కీర్తి చోటు చేసుకుంటుంది. ఔషధ మొక్కలు వృద్ధి చెందుతాయి. ఎర్రచందనము డిమాండు పెరుగుతుంది. స్మగ్లింగ్ ఆగదు. విషాముష్ఠి చెట్లు, గంజాయి మొక్కలు, శృంగార ఉద్రేపిత ఔషధాల మొక్కలు, మధుమేహ నివారణ మొక్కలు, మత్తులిచ్చే చెట్టు తత్‌సంబంధమైన పానీయాలు, వస్తువులు అధిగమవుతాయి. రసాధిపత్యము శుక్రునికి వచ్చిన కారణముచేత చట్ట విరుద్ధమైన ఔషధములు వాడిన క్రీడాకారులు పట్టుపడతారు. దొంగ స్వామీజీల ఆగడాలకు అంతు ఉండదు. అగ్రవర్ణాల వారికి పలురంగాలలో చేటు అనుభవాలు ఎదురవుతాయి. అగ్రవర్ణాల ఆధిపత్యానికి పలు సవాళ్ళు ఏర్పడతాయి. బ్రాహ్మణుల పరిస్థితి కడు దయనీయముగా ఉంటుంది.



**9. నీరసాధిపతి - శుక్రుడు :-** మద్యపాన వినియోగం పెరుగుతుంది. యువత వక్రమార్గము పడుతుంది. కొందరు మత్తు పానీయాలకు బానిసలు అవుతారు. ఇందువలన నేర ప్రవృత్తి పెరుగుతుంది. దేశవ్యాప్తంగా కూడా ఇదే పరిస్థితి. పూజలు, యజ్ఞయాగాది క్రతువులు అధికమవుతాయి. పవిత్ర క్షేత్రముల నుండి ఆధ్యాత్మిక చింతనాపరులను విడగొడతారు. దేవాలయములను నమ్ముకొని జీవించు వారిని బయటకు ఈడుస్తారు. న్యాయస్థానాల వల్ల వీరికి ఊరట కలుగుతుంది. తినకపోతే నీరసము, తింటే అరగని పరిస్థితి ఏర్పడుతుంది. అనేక సమస్యలను అవలీలగా అధిగమించిన భారతదేశము పెడదోవ పడుతున్న యువతను సరి అయిన మార్గములో పెట్టలేక క్రుంగిన రథ చక్రాల చెంత నిస్సహాయుడయిన కర్ణుడి వలె భరతమాత దీనవదన అవుతుంది.





## శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం



ఆంజనేయుని పూజించడం వలన భూతప్రేత పిశాచ దుష్టగ్రహ పీడలు తొలగుతాయని ప్రతీతి. పనికి మాలిన భయాలు దరిచేరవు. విశేషించి శనిగ్రహ శాంతి కలుగుతుంది. కొంతమంది మంగళవారం, మరికొంతమంది శనివారం స్వామివారిని పూజించటం పరిపాటి. ఈ శని, మంగళవార విశేషాలు తెలుసుకుందాం.

శ్రీరామదూతగా హనుమంతులవారు ఆశోకవనంలో శోక తప్తమైన సీతమ్మవారిని చూసారు. తల్లీ శ్రీరామచంద్రుడు వస్తాడు. నీ కష్టం తీరుస్తాడని అమ్మవారికి ధైర్యం చెప్పారు. సీతమ్మవారు సంతోషించింది. అదే సమయంలో ఆంజనేయునికి అమ్మవారి పాపిటలోని సింధూరం మెరుస్తూ కనిపించింది. అమ్మా నీవు సింధూరం ధరించడానికి కారణం ఏమిటని హనుమంతుడు అడిగాడు. అందుకు సీతాదేవి " నాయనా నేను పాపిట ధరించే ఈ సింధూరం వలన నా స్వామియైన శ్రీరామచంద్రునికి క్షేమం కలుగుతుంది. అందుకనే పతివ్రతాధర్మంగా సీమంతంలో సింధూరం ధరించాను అని చెప్పింది. వెంటనే హనుమంతుని మదిలో మెరుపు లాంటి ఆలోచన మెరిసింది. ఆహా ఒక్క చిటికెడు సింధూరం ధరిస్తే శ్రీరామునికి క్షేమం కలుగుతుందంటే నేను ఒంటినిండా వీడకుండా ఎప్పుడూ సింధూరం ధరించి ఉంటాను అని అనుకున్నాడు. వెంటనే ప్రక్కనే ఉన్న నువ్వుల నునెలో పొర్లి ఒంటినిండా సింధూరం అలముకున్నాడు. శ్రీరామునిపై ఆంజనేయునికి ఉన్న భక్తి అటువంటిది. ఆంజనేయునికి సింధూరం అంటే అందుకనే అంత ప్రీతి. స్వామివారికి సింధూరం పూయించటం వలన ఐశ్వర్య సిద్ధి కలుగుతుంది. ఈ విధంగా హనుమంతుల వారు సీతమ్మవారికి శ్రీరాముడు వస్తాడని చెప్పి, సీతాదేవికి శోకం పోగొట్టినది మంగళవారం నాడు. అందుకనే మంగళవారం ఆంజనేయుని పూజించినా, స్వామి వారికి ప్రదక్షిణలు చేసినా తీవ్రమైన కష్టాలు తీరతాయి. మంగళవారం ఉపవసించడం వలన ఋణబాధలు కూడా తీరతాయి.

శనివారం ఆంజనేయస్వామి వారి జన్మవారం. అందుకని శనివారం ఆంజనేయుని పూజించే సాంప్రదాయం ఏర్పడింది. శనివారంనాడు స్వామికి వడమాల సమర్పించడం, తమలపాకులతో పూజించడం వలన శని బాధలు తొలగుతాయి. స్వామి వారి అనుగ్రహం లభిస్తుంది.

అది మంగళవారమయినా, శనివారమయినా మరి ఏ ఇతర వారాలయినా హనుమత్ పూజలో శ్రీరామనామ జపం మాత్రం తప్పక చేయాలి.

## ఆర్థిక, విదేశీ వ్యవహారాలకు అనుకూల శుభ సమయాలు

ఆర్థికపరమైన లావాదేవీలు-విదేశీయాన సంబంధిత విషయాలు-ప్రస్తుత సమాజంలో ముఖ్యమైనవి. బ్యాంకు ఎకౌంట్స్ ప్రారంభించడానికి, ఋణము తీసుకోవడానికి ఆర్థిక ప్రయోజనాలు ఆశిస్తూ దరఖాస్తులు చేయడానికి, మీకు రావలసిన అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలకు మరియు ధనం పెట్టుబడిగా పెట్టడానికి అనువైన శుభసమయాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా విదేశీయాన ప్రయత్నాలకు, అందుకు సంబంధించిన సంభాషణలకు, అప్లికేషన్స్ పూర్తి చేయడానికి శుభసమయాలు ఇవ్వడం జరిగింది. ఇందులో ఇచ్చిన శుభసమయాలు ఆఫీసు వేళలలో లేదని భావించవద్దు. అందుకు సంబంధించిన సంతకాలు శుభసమయ సమయంలో చేసి ఆఫీసు వేళల్లో సమర్పించవచ్చు.

| తేది | వారము | శుభ సమయం | ఆర్థిక వ్యవహారాలకు | విదేశీ వ్యవహారాలకు |
|---|---|---|---|---|
| 2015 మార్చి 21 | శనివారం | ఉ.10.45-11.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 మార్చి 22 | ఆదివారం | ఉ.08.45-9.41వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 మార్చి 29 | ఆదివారం | ఉ.08.10-9.12వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 మార్చి 30 | సోమవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 ఏప్రిల్ 02 | గురువారం | ఉ.07.45-8.41వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 ఏప్రిల్ 06 | సోమవారం | ఉ.05.50-6.50వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 ఏప్రిల్ 09 | గురువారం | ఉ.07.45-8.31వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 ఏప్రిల్ 10 | శుక్రవారం | ఉ.09.30-10.08వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 ఏప్రిల్ 15 | బుధవారం | ఉ.06.10-7.13వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 ఏప్రిల్ 19 | ఆదివారం | ఉ.08.10-9.12వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 ఏప్రిల్ 23 | గురువారం | ఉ.7.45-8.41వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 ఏప్రిల్ 25 | శనివారం | ఉ.07.45-8.41వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 ఏప్రిల్ 29 | బుధవారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 ఏప్రిల్ 30 | గురువారం | ఉ.7.45-8.34వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 మే 04 | సోమవారం | ఉ.9.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 మే 06 | బుధవారం | ఉ.9.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 మే 07 | గురువారం | ఉ.9.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 మే 09 | శనివారం | ఉ.10.45-11.01వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 మే 10 | ఆదివారం | ఉ.08.11-09.12వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 మే 09 | శుక్రవారం | ఉ.9.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 మే 10 | ఆదివారం | ఉ.08.11-09.12వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 మే 13 | బుధవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 మే 14 | గురువారం | ఉ.07.45-08.41వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 మే 20 | బుధవారం | ఉ.9.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 మే 23 | శనివారం | ఉ.10.45-11.10వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 మే 28 | గురువారం | ఉ.7.45-08.31వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 జూన్ 07 | ఆదివారం | ఉ.08.10-09.13వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 జూన్ 08 | సోమవారం | ఉ.9.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 జూన్ 11 | గురువారం | ఉ.07.45-08.41వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 జూన్ 12 | శుక్రవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 జూన్ 13 | శనివారం | ఉ.07.45-8.31వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 జూన్ 18 | గురువారం | ఉ.07.45-8.19వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 జూన్ 19 | శుక్రవారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 జూన్ 22 | సోమవారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 జూన్ 27 | శనివారం | ఉ.10.45-11.10వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 జూలై 04 | శనివారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 జూలై 08 | బుధవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 జూలై 11 | శనివారం | ఉ.10.45-11.10వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 జూలై 23 | గురువారం | ఉ.7.45-8.41వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 జూలై 27 | సోమవారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 ఆగస్టు 02 | ఆదివారం | ఉ.08.45-09.32వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 ఆగస్టు 06 | గురువారం | ఉ.7.45-8.41వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 ఆగస్టు 09 | ఆదివారం | ఉ.8.10-9.13వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 ఆగస్టు 10 | సోమవారం | ఉ.8.30-9.32వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 ఆగస్టు 15 | శనివారం | ఉ.10.45-11.12వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 ఆగస్టు 16 | ఆదివారం | ఉ.8.41-09.32వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 ఆగస్టు 17 | సోమవారం | ఉ.9.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 ఆగస్టు 21 | శుక్రవారం | ఉ.9.30-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 ఆగస్టు 22 | శనివారం | ఉ.10.45-11.10వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 ఆగస్టు 29 | శనివారం | ఉ.10.45-11.10వ | ఆర్థిక వ్యవహారాలకు | |

| తేది | వారము | శుభ సమయం | ఆర్థిక వ్యవహారాలకు | విదేశీ వ్యవహారాలకు |
|---|---|---|---|---|
| 2015 సెప్టెంబరు 03 | గురువారం | ఉ.07.45-7.12వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 సెప్టెంబరు 04 | శుక్రవారం | ఉ.11.10-11.40వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 సెప్టెంబరు 07 | సోమవారం | ఉ.09.30-10.12వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 సెప్టెంబరు 18 | శుక్రవారం | ఉ.5.50-06.41వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 సెప్టెంబరు 19 | శనివారం | ఉ.10.45-11.12వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 సెప్టెంబరు 20 | ఆదివారం | ఉ.8.21-9.21వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 సెప్టెంబరు 29 | మంగళవారం | ఉ.8.21-9.21వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 అక్టోబరు 03 | శనివారం | ఉ.07.45-8.41 వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 అక్టోబరు 04 | ఆదివారం | ఉ.08.15-9.16వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 అక్టోబరు 07 | బుధవారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 అక్టోబరు 08 | గురువారం | ఉ.07.45-8.42వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 అక్టోబరు 15 | గురువారం | ఉ.07.45-8.42వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 అక్టోబరు 18 | ఆదివారం | ఉ.08.20-09.22వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 అక్టోబరు 23 | శుక్రవారం | ఉ.9.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 నవంబరు 01 | ఆదివారం | ఉ.8.12-9.18వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 నవంబరు 02 | సోమవారం | ఉ.9.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 నవంబరు 06 | శుక్రవారం | ఉ.9.50-10.13వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 నవంబరు 07 | శనివారం | ఉ.7.50-8.41వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 నవంబరు 12 | గురువారం | ఉ.7.45-8.41వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 నవంబరు 13 | శుక్రవారం | ఉ.09.20-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 నవంబరు 14 | శనివారం | ఉ.10.45-11.10వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 నవంబరు 16 | సోమవారం | ఉ.9.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 నవంబరు 18 | బుధవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 డిసెంబరు 02 | బుధవారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 డిసెంబరు 06 | ఆదివారం | ఉ.8.10-9.13వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 డిసెంబరు 13 | ఆదివారం | ఉ.8.45-09.43వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 డిసెంబరు 14 | సోమవారం | ఉ.05.50-06.43వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 డిసెంబరు 16 | బుధవారం | ఉ.9.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 డిసెంబరు 17 | గురువారం | ఉ.11.15-12.16వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 డిసెంబరు 18 | శుక్రవారం | ఉ.10.45-11.10వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 డిసెంబరు 20 | ఆదివారం | ఉ.10.41-10.42వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 డిసెంబరు 21 | సోమవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 డిసెంబరు 27 | ఆదివారం | ఉ.08.30-9.32వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 డిసెంబరు 31 | గురువారం | ఉ.7.45-8.41వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2016 జనవరి 01 | శుక్రవారం | ఉ.09.45-10.16వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2016 జనవరి 04 | సోమవారం | ఉ.05.50-6.52వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2016 జనవరి 06 | బుధవారం | ఉ.9.15-10.13వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2016 జనవరి 14 | గురువారం | ఉ.7.45-8.42వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2016 జనవరి 20 | బుధవారం | ఉ.9.15-10.11 వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2016 జనవరి 30 | శనివారం | ఉ.10.45-11.10వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2016 ఫిబ్రవరి 03 | బుధవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2016 ఫిబ్రవరి 04 | గురువారం | ఉ.08.30-9.30వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2016 ఫిబ్రవరి 10 | బుధవారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2016 ఫిబ్రవరి 13 | శనివారం | ఉ.10.45-11.10వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2016 ఫిబ్రవరి 18 | గురువారం | ఉ.07.45-8.41వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2016 ఫిబ్రవరి 24 | బుధవారం | ఉ.10.45-11.10వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2016 ఫిబ్రవరి 25 | గురువారం | ఉ.07.45-08.41వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2016 ఫిబ్రవరి 29 | సోమవారం | ఉ.9.55-10.22వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2016 మార్చి 04 | శుక్రవారం | ఉ.09.01-6.38వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2016 మార్చి 05 | శనివారం | ఉ.10.45-11.10వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2016 మార్చి 13 | ఆదివారం | ఉ.08.19-7.13వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2016 మార్చి 18 | శుక్రవారం | ఉ.9.35-10.21వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2016 మార్చి 19 | శనివారం | ఉ.10.45-11.10 వ | ఆర్థిక వ్యవహారాలకు | |

k k k

మేఘముల గర్జనలకు - భార్యాభర్తల కలహములకు ఆరంభం సూరత్వము ఎక్కువ. ఫలితం మాత్రం శూన్యం.